శిథిలావస్థలో సర్కారు ఆస్పత్రి

- పెచ్చులూడుతున్న భవనాల పైకప్పు
- గోడలకు పగుళ్లు.. దెబ్బతిన్న డోర్లు, కిటికీలు
- అస్తవ్యస్తంగా డ్రెయినేజీ వ్యవస్థ
- భయాందోళనలో రోగులు, వైద్య సిబ్బంది


రామన్నపేట ఏరియా ఆస్పత్రి


పూర్తిగా దెబ్బతిని పెచ్చులూడుతున్న ప్రభుత్వ ఆస్పత్రి భవనం


ఆర్‌ఓ ప్లాంట్ సమీపంలో పెచ్చులు ఊడి ఇనుపచువ్వలు తేలిన పైకప్పు

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రి భవనాలు పూర్తిగా శిథిలావస్థలకు చేరుకున్నాయి. ఏ క్షణంలోనైనా కూలే దశలో ఉన్నాయి. ఇప్పటికే అక్కడక్కడా పెచ్చులు ఊడిపడుతున్నాయి. వైద్యం కోసం వచ్చిన రోగులు, వైద్యసిబ్బంది భయంతో కాలమెళ్లదీస్తున్నారు. పాత నియోజకవర్గం, తాలుకా కేంద్రమైన రామన్నపేటలో 1970లో 30పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేశారు. అప్పటి నీటి పారుదల శాఖ మంత్రి ఉప్పునూతల పురుషోత్తంరెడ్డి భవన నిర్మాణానికి నిధులు మంజూరుచేసి శంకుస్థాపన చేశారు. ఆ తరువాత ఆస్పత్రిస్థాయిని 50పడకలకు పెంచారు. 1999లో అదనపుబ్లాక్‌ను నిర్మించారు. రామన్నపేటతోపాటు చిట్యాల, వలిగొండ, మోత్కూరు అడ్డగూడూరు, ఆత్మకూరు(ఎం), నార్కట్‌పల్లి మండలాలకు చెందిన ప్రజలకు వైద్య సేవలు అందుతున్నాయి. రోజుకు మూడువందలకు పైగా అవుట్ పేషెంట్లు వస్తుంటారు.

తాత్కాలిక మరమ్మతులతో..

ఆస్పత్రి భవన నిర్మాణం జరిగి 55ఏళ్లు దాటింది భవనాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పైకప్పు పెచ్చులూడి పడుతున్నాయి. గోడలకు పగుళ్లు ఏర్పడ్డాయి. పగుళ్లగుండా వర్షపునీరు ఆస్పత్రిలోకి చేరుతుంది. డోర్లు, కిటికీలు దెబ్బతిన్నాయి. డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. కొన్నిబాత్‌రూంలు బ్లాక్ అయ్యాయి. చిరిగిన బొంతకు మాసికలు వేసినట్లుగా ప్రతీయేడు పైపై మరమ్మత్తులు చేస్తూ కాలమెళ్లదీస్తున్నారు. 2023లో అప్పటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసినప్పటికీ కార్యరూపం దాల్చలేదు.

నిధుల మంజూరుకోసం

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఇటీవల రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిశారు. ఆస్పత్రి భవనాల పరిస్థితిని మంత్రికి వివరించారు. ఫొటోలు సమర్పించారు. మంత్రి సానుకూలంగా స్పందించి నిధుల మంజూరుకు హామీ ఇచ్చినట్లు తెలుస్తుంది.

ప్రతిపాదనలు పంపించాం



భవనాల స్థితిగతులను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నాం. యాభైఏళ్లు పై బడడంతో అనేక పర్యాయాలు మరమ్మత్తులు చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోతుంది. నూతన భవనాల నిర్మాణంతో పాటు, ఆస్పత్రిస్థాయి పెంచడానికి స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం ప్రయత్నాలు చేస్తునారు. నూతన భవనాలు అందుబాటులోకి వస్తే వైద్యసేవలు మరింత మెరుగుపడతాయి.

– డాక్టర్ చిన్నానాయక్
ఆస్పత్రి సూపరింటెండెంట్

క్లుప్తంగా

ప్రజల జీవన విధానంలో మార్పులు : కలెక్టర్

భువనగిరిటౌన్ : గ్రామాల అభివృద్ధితో ప్రజల జీవన విధానంలో మార్పులు వస్తాయని కలెక్టర్ హనుమంతరావు పేర్కొన్నారు. శుక్రవారం ఇన్‌ఫ్రా స్ట్రక్షర్ డెవలప్‌మెంట్ ప్లాన్‌పై కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సంబంధిత శాఖ అధికారులతో కలిసి గూగుల్ మీట్లో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశానికి గ్రామాలే పట్టు కొమ్మలన్నారు. గ్రామ పంచాయతీల డెవలప్‌మెంట్ ప్లాన్ తయారు చేసుకోవాలన్నారు. అనంతరం వాటిని ఈ–గ్రామ్ స్వరాజ్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ శోభారాణి, డీపీఓ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలి

తుర్కపల్లి: లబ్ధిదారులు త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పూర్తి చేసుకోవాలని జిల్లా పశువైద్యాధికారి, మండల స్పెషల్ ఆఫీసర్, డాక్టర్ జానయ్య సూచించారు. మండలంలోని బబుల్‌నాయక్ తండా, పెద్దతండా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దతండాలో మంజూరైన 10ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. బబుల్ నాయక్ తండాలో 5ఇళ్లు మంజూరైన వాటి పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి, డాక్టర్ రామచంద్రారెడ్డి, కార్యదర్శులు, స్వరూప, ఆల్తాఫ్, ఇందిరమ్మ లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆలేరు వాసికి డాక్టరేట్


శివకుమార్

ఆలేరు: పట్టణానికి చెందిన ఎలగందుల శివకుమార్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా పొందాడు. రసాయన శాస్త్రంలో ప్రొఫెసర్ ఏ.వనసారెడ్డి పర్యవేక్షణలో 'సింథసిస్ ఆఫ్ కోబాల్ట్ నానో ఫెరైట్స్, మాగ్నెటిక్, ఎలక్ట్రిక్ అండ్ ఫోటో క్యాటలైటిక్ ఆక్టివిటి' అంశంలో శివకుమార్ డాక్టరేట్ పట్టా పొందాడు. ఐదేళ్ల తన శ్రమ ఫలించిందని శివకుమార్ ఆనందం వ్యక్తం చేశారు. సోదరులు దయాకర్, భానుప్రకాష్‌తో పాటు కుటుంబ సభ్యులు, మిత్రులు ఆయనకు అభినందనలు తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి


మాట్లాడుతున్న ఎండీ జహంగీర్

వలిగొండ : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ జహంగీర్ అన్నారు. శనివారం మండలంలోని పొద్దటూరులో నిర్వహించిన ఆ పార్టీ రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం భువనగిరి నుంచి వలిగొండ వరకు ధ్వంసమైన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని, ఏదుళ్లగూడెం స్టేజీ వద్ద సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిర్పంగి స్వామి, గడ్డం వెంకటేష్, ఈర్లపల్లి ముత్యాలు, దుబ్బ లింగం, భూమి మాధవి, ఏలే కృష్ణ, బూడిద మణెమ్మ, పల్సం బాలయ్య, బత్తుల నరసింహ, కోరబోయిన బుచ్చయ్య, భూమి శంకర్, పాపయ్య ఉన్నారు.

గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న విప్ బీర్ల ఐలయ్య, చిత్రంతో తదితరులు

ఆలేరురూరల్ : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం ఆలేరు మండలం పటేల్‌గుడెం, తూర్పుడెం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మంతపురి గ్రామంలో కొరుటూరి అశోక్ ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో పాల్గొన్నారు. సాయిగుడెంలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, పలు సమస్యలపై పర్యటించారు. శారాజీపేటలో చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్‌గౌడ్, జనగాం ఉపేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య, ఎగ్గిడి శ్రీశైలం, పేరపు రాములు, వెంకటేశ్వరరాజు, ఆరె ప్రశాంత్, తుంగ కుమార్, బుగ్గ నవీన్, జాహంగీర్, అజయ్, భిక్షపతి, రాములు, సతీష్, పాల్గొన్నారు.

డ్రాయింగ్ పోటీలతో సృజనాత్మకత వెలికితీత

యాదగిరిగుట్ట : డ్రాయింగ్ పోటీలతో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తాయని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో శుక్రవారం భారత సాంస్కృతిక, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ సాలార్ జంగ్ మ్యూజియం సహకారంతో 'వికసిత్ భారత్ కే రంగ్, కళా కే సంగ్' అనే అంశంపై జిల్లా స్థాయి డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ గణేష్, ఎంఈఓ కె.శరత్ యామిని, సీఎంఓ పెసరు లింగారెడ్డి, సాలర్‌జంగ్ మ్యూజియం క్యూరేటర్లు ఆర్.బి.నాయక్, కుసుమ్, రమణ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక బతుకమ్మ

తెలంగాణలోని మహిళలు ఎంతో అద్భుతంగా ఆడుకునే పండుగ బతుకమ్మ అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని ఎస్వీఎన్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, పట్టణ సీఐ భాస్కర్, మహిళా కానిస్టెబల్స్, ఉపాధ్యాయులు బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ భాస్కర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఐనాల చైతన్యరెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ గొట్టిపర్తి భాస్కర్‌గౌడ్, రిటైర్డ్ ఎంఈఓ ముడుంబై జయమోహనచార్యులు, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, ప్రిన్సిపాల్ గొట్టిపర్తి మాధూరి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి పౌష్టికాహారం అందించాలి


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ

బొమ్మలరామారం : ప్రభుత్వ పాఠశాలల్లో మెనూ తప్పనిసరిగా పాటిస్తూ ప్రతి విద్యార్థికి పౌష్టికాహారం అందించాలని డీఎంహెచ్‌ఓ మనోహర్ సూచించారు. మండలంలోని తిమ్మాపూర్ జెడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మాట్లాడారు. విద్యార్థులతో మమేకమై పౌష్టికాహార అవశ్యకతపై అవగాహన కల్పించారు. అంతకు ముందు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన స్వస్థ నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన హెల్త్ క్యాంప్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీఓ యశోధ, మెడికల్ ఆఫీసర్ సుమలత, ఆయుష్ డాక్టర్ క్రాంతి కుమార్, సీహెచ్‌ఓ మురళీధర్ రెడ్డి, తిమ్మాపూర్ హైస్కూల్ హెచ్‌ఎంలు శ్రీనివాస్, పల్నాటి కృష్ణారెడ్డి, పట్టాభిసీతారామ్ రెడ్డి, ప్రమోద్, పాల్గొన్నారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న గజం గోవర్ధన్

సంస్థాన్‌నారాయణపురం : మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని పద్మశ్రీ అవార్డు గ్రహిత గజం గోవర్ధన్ తెలిపారు. స్వయం సహాయ సంఘాల మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్న లక్ష్యంతో ప్రపంచ బ్యాంకు నిధులతో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రైసింగ్ అండ్ యాక్సలరేటింగ్ ఎంఎస్‌ఎంఈ పెర్ఫామెన్స్‌లో భాగంగా రాష్ట్ర పరిశ్రమల శాఖ, డీఆర్‌డీఏ, సెర్ప్‌ల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఒక రోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగితే సమాజం అన్ని రంగాల్లో మరింతగా బాగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం మాజీ అధ్యక్షుడు గజం సత్యనారాయణ, అధికారులు పద్మజప్రభాకర్, శ్రీదేవి, మాధవి, భరత్‌రెడ్డి, పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

చేనేతపై జీఎస్టీ ఎత్తివేయాలి

మోత్కూరు : చేనేత రంగంపై జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ఎత్తివేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలతో చేనేత పరిశ్రమ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమ రక్షణకు చేనేత కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

పదవీ వ్యామోహంతో సహకార సంఘం దివాల

మోత్కూరు : మోత్కూరు సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు పదవీ వ్యామోహంతో సంఘాన్ని పూర్తిగా దివాలా తీయిస్తున్నాడని సింగిల్‌విండో మాజీ చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో సంఘం డైరెక్టర్లు పురుగుల మల్లయ్య, సామ పద్మారెడ్డి, దేవసరి రాములు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, మాజీ సర్పంచ్ బత్తిని తిరుమలేష్, నాయకులు కూరెళ్ల పరమేష్, విద్యాసాగర్, రమేష్, దాసరి నరేష్ తదితరులున్నారు.

భాష సాంస్కృతిక శాఖ సంచాలకుడి నియామకంపై హర్షం

మోత్కూరు : ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డిని తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సంచాలకుడిగా ప్రభుత్వం నియమించింది. ఆయన నియామకంపై మోత్కూరు ప్రజా భారతీ సాహిత్య సామాజిక సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షుడు బోళ్ల హన్మంతు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నరసింహారెడ్డి రచనలు యువ రచయితలకు స్ఫూర్తినిస్తాయన్నారు. ప్రజా భారతి పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ప్రధాన కార్యదర్శి బయ్యని వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు రాంప్రసాద్, పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు దేవినేని అరవిందరాయుడు, కాంబోజు మహేంద్ర, వెంకన్న, జయశ్రీ, యాదగిరి, గాదె వెంకటేశ్వర్లు, ఎస్ఎన్.చారి తదితరులున్నారు.

సత్యంగౌడ్‌కు సన్మానం

మోత్కూరు : ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకమైన స్థానిక శ్రీ సంతోష్ డిగ్రీ కళాశాలల కరస్పాండెంట్ సీహెచ్ సత్యం గౌడ్‌ను శుక్రవారం కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలల, విద్యార్థుల సమస్యలు యూనివర్సిటీ అధికారులకు విన్నవించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పి.సూరిబాబు శర్మ, అధ్యాపక బృందం, బి.ప్రవీణ్, పి.సతీష్‌రెడ్డి, కె.మమత, పి.సురేష్, టి.లక్ష్మయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి

భువనగిరిటౌన్ : ఉత్తరప్రదేశ్‌లోని ఖాన్పూర్‌లో యువకులు ఐ లవ్ మొహమ్మద్ అనే బ్యానర్ ప్రదర్శించినందుకు యువకులపై పెట్టిన కేసును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం భువనగిరి పట్టణంలో ఇస్లాంపుర మసీదులో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమం లో మైనార్టీ నాయకులు ఇంతీయాజ్, రషీద్ యూసుఫ్ ఆసిమ్, ఆదిల్ ఆరిఫ్ ఎండీ ఇస్తియాక్, రాశేద్ పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు, కిట్ల పంపిణీ

సంస్థాన్‌నారాయణపురం : మండల పరిధిలోని జనగాం గ్రామంలో అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ పొందిన మహిళలకు సబ్సిడీపై రూ.3500ల విలువైన మిషన్‌తో పాటు రూ.వేయి విలువైన కిట్‌ను ఫౌండేషన్ చైర్మన్ బాలచందర్ స్వామీజీ శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గజవెల్లి భాస్కర్, తిరుమలేష, యాదయ్య, మంగ, లావణ్య, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరి సంఘం పట్టణ కమిటీ ఎన్నిక

రాజాపేట : మండల కేంద్రంలో కుమార సంఘం నాయకుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ ససమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి గోపాల్ ఆధ్వర్యంలో సంఘం పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా చలమల్లపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా నాగపురి ప్రవీణ్, కోశాధికారిగా పారేపల్లి శ్రీనివాసులను ఎన్నుకున్నారు.

హైవేపై మొక్కలు నాటిన టోల్ ప్లాజా సిబ్బంది


మొక్క నాటుతున్న గూడూరు టోల్ ప్లాజా సిబ్బంది

బీబీనగర్ : స్వచ్ఛతా హీ సేవా 2025లో భాగంగా హైదరాబాదు–యాదగిరి టోల్‌వే ప్రైవేట్ లిమిటెడ్ అధ్వర్యంలో శుక్రవారం జాతీయ రహదారికి ఇరువైపులా మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ యాదగిరి టోల్‌వే ప్రైవేట్ లిమిటెడ్ టీం లీడర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రాజెక్ట్ హెడ్ వై.చంద్రమోహన్ పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, అన్ని ఫంక్షనల్ హెడ్‌లు కూడా ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

చౌటుప్పల్ : కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్రం ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆర్. కోటంరాజు తెలిపారు. పట్టణ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాలుగో మహాసభలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ముందుగా సంఘం పతాకాన్ని ఎగురవేసి మహాసభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్య పోరాటాల ద్వారా సంక్షేమ పథకాలను సాధించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగు స్వాములు, నాయకులు పాష, కరుణాకర్, నంధీశ్వర్, దాసు, నర్సింహ్మా, శ్రీరాములు, రాములు, శివ, సంధ్యారాణి, మల్లేశం, పాల్గొన్నారు.

'గుట్ట' పీహెచ్‌సీలో స్వచ్ఛ భారత్


యాదగిరి గుట్ట : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిసరాలను శుభ్రం చేస్తున్న బీజేపీ నాయకులు

యాదగిరిగుట్ట: సేవా పక్షోత్సవాల్లో భాగంగా యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆకుల చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి మందోజి నరేష్, కార్యదర్శులు దొమ్మాట ప్రభాకర్, ఆవుల సత్యనారాయణ, ఆలేటి కర్ణ, పలుగుల సురేష్, సీనియర్ నాయకులు లెంకలపల్లి శ్రీనివాస్, శ్యాంసుందర్, అశోక్, సుడుగు రాజురెడ్డి, శ్రీకాంత్, బుచ్చిబాబు, పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని బీజేపీ మున్సిపల్ శాఖ, సేవా పక్వాడ్, మహిళా మోర్చాల ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా పాఠశాలలో చెత్తను శుభ్రం చేశారు. విద్యార్థులు వేసిన వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ రత్ చిత్రాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, అసెంబ్లీ కన్వీనర్ భిక్షంగౌడ్, మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన, సేవా పక్వాడ్ కన్వీనర్ ఆలె చిరంజీవి, మాజీ సర్పంచ్ దీపిక, మహిళా మోర్చా అధ్యక్షురాలు ఊడుగు విజయలక్ష్మి, నాయకులు పాల్గొన్నారు.

ఆలేరు : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆలేరు పట్టణ బీజేపీ నాయకులు స్వచ్ఛ భారత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో చెత్తను తొలగించి, పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు నందగంగేష్, ప్రధాన కార్యదర్శులు సుంకరి సృజన్‌కుమార్‌గౌడ్, ఎలుగల వెంకటేష్, జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం


వలిగొండ : విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

వలిగొండ : క్రీడలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, మెరుగైన క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాలలో ఆరూర్ ఎంపీటీసీ పసల జ్యోతి విజయానంద్ సౌజన్యంతో వారి సోదరుడు పసల సంపత్ కుమార్ జ్ఞాపకార్థం నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం మండలంలోని లోతుకుంట మోడల్ స్కూల్‌ను సందర్శించి ఉపాధ్యాయులతో విద్యార్థులతో సమీక్ష నిర్వహించి వారికి కావాల్సిన సదుపాయాలు విద్యార్థులకు రవాణా సౌకర్యం బస్సు ఏర్పాటు చేయాలని రవాణ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. స్థానిక రైతు వేదికలో కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాకిటి అనంతరెడ్డి, చిట్టెడి జనార్దన్ రెడ్డి, నూతి రమేష్, పాశం సత్తిరెడ్డి, కుంభం విద్యాసాగర్‌రెడ్డి, బోళ్ల శ్రీనివాస్, బాతరాజు బాల్ నర్సింహా, గరిసె రవి, చెరుకు శివయ్య, బద్దం సంజీవ రెడ్డి, బత్తిని సహదేవ, కిష్టయ్య, చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి జగన్నాథం, స్థానిక ఎంపీడీఓ జలందర్ రెడ్డి, తహశీల్దార్ దశరథ, ఎంఈఓ భాస్కర్, పాల్గొన్నారు.

బీబీనగర్ : మండలంలోని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పింగల్ రెడ్డి, శ్యామ్ గౌడ్, నరేందర్ రెడ్డి ,పెంటయ్య, బాల్ రెడ్డి, ప్రవీణ్, పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో బోధన భేష్


పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఐవీ సుబ్బారావు

భువనగిరి : అంగన్‌వాడీ కేంద్రంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ చేస్తున్న బోధన భేష్‌గా ఉందని నీతి అయోగ్ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ రిటైర్డ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఐవీ సుబ్బారావు అన్నారు. శుక్రవారం భువనగిరి మండలం అనంతారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యా, నైపుణ్యాల అంశాలపై వివరాలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో ఆట వస్తువులుతో విద్య బోధన చేయడం వల్ల చిన్నారుల్లో త్వరగా అభ్యసన పెరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ పరికాలతో బోధన చేయడం వల్ల విద్యార్థుల్లో నైపుణ్యాలు పెరుగుతాయన్నారు. పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సొంత ఖర్చుతో విద్యార్థులకు మజ్జిగను అందజేస్తున్న హెచ్‌ఎం రంగరాజన్‌ను అభినందించారు. ఆయన వెంట అదనపుకలెక్టర్ భాస్కర్‌రావు, డీఈఓ సత్యనారాయణ, ఆర్డీఓ కృష్ణారెడ్డి, డీడబ్ల్యూఓ నరసింహారావు, ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ దినకర్, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన సాంకేతికతను వినియోగించుకోవాలి


వ్యవసాయ ప్రదర్శనను తిలకిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ గోవర్ధన్, శాస్త్రవేత్తలు

భువనగిరి : రైతులు వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం గోవర్ధన్ అన్నారు. తెలంగాణ రైతు జిల్లా విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని చందుపట్ల పీఏసీఎస్ వద్ద రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల నాల్గో సంవత్సరం విద్యార్థులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన అధిక సాంద్రత పత్తి, సాగు, సమీకృత వ్యసాయం, బిందు సేద్యం, జంటసాళ్ల మొక్కజొన్న, వానపాముల ఎరువు తయారి వ్యవసాయ ప్రదర్శనలను తిలకించారు. ఈకార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి మందడి ఉపేందర్‌రెడ్డి, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బి సునిత , డాక్టర్ జ్యోతి, ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ డి శ్రీలత, బి అనిల్‌కుమార్, జిల్లా అటవీశాఖ అధికారి పద్మాజా, ప్రొఫెసర్ రేవతి, డాక్టర్ ఇర్ఫాన్, ప్రసన్న కుమారి, గీత, స్వామతి అభ్యుదయ రైతులు జడల యశీల్‌గౌడ్, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, కంచి మల్లయ్య, సిద్ధారెడ్డి, ముకుందారెడ్డి, కొరమండల్ ఇంటర్నేషనల్ మేనేజర్ ప్రసాద్, ఇఫ్కో మేనేజర్, సాయికృష్ణ, రంగా ప్రవీణ్, కృష్ణయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ న్యాయవాదులకు సన్మానం


ప్రభుత్వ న్యాయవాదులుగా నియమితులైన లింగారెడ్డి, కుమార్‌ను సన్మానిస్తున్న లాయర్లు

భువనగిరిటౌన్ : జిల్లా కోర్టులో ప్రభుత్వ న్యాయవాదులుగా నియమితులైన పైళ్ల లింగారెడ్డి, బొల్లెపల్లి కుమార్‌లను జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా లింగారెడ్డి, కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వీవీ గౌడ్, అడిషనల్ పీపీ వంచ దామోదర్ రెడ్డి, న్యాయవాదులు ఎం. రాజిరెడ్డి, నక్కల మల్లేశం, నరసింహ యాదవ్, బబ్బూరి హరినాథ్, కేశవరెడ్డి, విద్యాసాగర్, జంగారెడ్డి, రాంమ్ రెడ్డి, జిట్ట భాస్కర్ రెడ్డి ఉపాధ్యక్షురాలు రేణుక, కోశాధికారి చంద్రశేఖర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సీహెచ్. ఐలయ్య, బొమ్మ వెంకటేష్, కుక్కదువ్వ కృష్ణ, బొడ్డు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం


గుండాల : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న అధికారులు


తుర్కపల్లి : ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న అధికారులు

గుండాల : మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన 12మందిని శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ దేవేందర్‌రావు మాట్లాడుతూ సమాజానికి మార్గ దర్శకులు ఉపాధ్యాయులేనని కొనియాడారు. అంతకు ముందు విద్యార్థులు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మన్నె అగ్గిరాములు, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు గంధం చంద్రకళ, ఎస్‌ఓ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనది

తుర్కపల్లి : ఉపాధ్యాయ వృత్తి ప్రపంచంలోనే అత్యంత గౌరప్రదమైనదని తహసీల్దార్ దేశ్యా నాయక్, ఎంపీడీఓ లెంకల గీతారెడ్డి ఆకాంక్షించారు. మండల పరిషత్ కార్యలయంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారిణి విరజాల మాలతి అధ్యక్షతన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యా పురస్కారాలను ప్రదా నం చేశారు. అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం పొందిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎంలు , ఉపాధ్యాయులు, సీఆర్పీలు, సిబ్బంది, పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం


బొమ్మలరామారం : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మాజీ ఎంపీపీ

బొమ్మలరామారం : మండలంలోని ప్యారారం ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన టీచర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన మండలంలోని మర్యాల జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పగిడిపల్లి నిర్మల జ్యోతి, రాముని తండా ప్రాథమిక పాఠశాల ఎస్‌జీజీ ఉపాధ్యాయురాలు నీలం శ్రీదేవిలను మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏంఈఓ రోజారాణి, ప్రధానోపాధ్యాయురాలు హైమావతి, విజయ్ కుమార్ రెడ్డి, వర్లు, రేపాక గిరిధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి,పంచాయితీ కార్యదర్శి మల్లేష్, పాల్గొన్నారు.